LVPEI
So that all may see

# వార్తలు @ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఫిబ్రవరి 2018

## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)



జనవరి 12–14 తేదీలలో జరిగిన వార్షిక ఆక్యులర్ సర్ఫేస్ వర్క్‌షాప్ (వోఎస్‌డబ్ల్యూ) లింబల్ మూలకణ మార్పిడికై అంతర్గతంగా రూపొందించిన విప్లవాత్మక ప్రక్రియ 'సింపిల్ లింబల్ ఎపిథెలియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (స్లెట్) వివిధ కోణాలపై కేంద్రీకరించింది. యూఎస్ఏ, మెక్సికో, జర్మనీ, డెన్మార్క్, చైనా, ఘనా, మయన్మార్ మరియు నేపాల్ దేశాల నుంచి 20 మంది అంతర్జాతీయ ప్రతినిధులతో సహా 125మంది ఇందులో పాల్గొన్నారు. ఎక్స్–వివో సాగుదలకు వైద్య స్థాయి ప్రయోగశాల అవసరంలేకుండా ఆరోగ్యవంతమైన మూలకణాలను ఆక్యులర్ ఉపరితలంపై నేరుగా మార్పిడిచేయడంద్వారా లింబల్ మూలకణ లోపాన్ని స్లెట్ అధిగమిస్తుంది. అతి తక్కువ దాత టిష్యూతో ఈ ప్రక్రియను చేయగలగడంవలన ఇది లింబల్ మూలకణ మార్పిడికై ప్రస్తుతం ఉపయోగిస్తున్న ప్రక్రియలకు ఒక ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయం!



జనవరి 12వ తేదీన విజయవాడ ప్రాంగణంలో జరిగిన ఎ టు జెడ్ ఎక్స్‌టర్నల్ డక్రయోసిస్టోర్హినొస్టోమీ హాండ్స్–ఆన్ వర్క్‌షాప్ రెండవ ఎడిషన్‌లో కేంద్రీకరించిన ప్రసంగాలు, హాండ్స్–ఆన్ శస్త్రచికిత్స, పుర్రె నమూనా ప్రదర్శన మరియు లాక్రి–క్విజ్ భాగంగా ఉన్నాయి.



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజన్ రీహాబిలిటేషన్ సిబ్బందికి జనవరి 4–6 తేదీలలో నిర్వహించబడిన పునశ్చరణ శిక్షణలో బ్యాంక్ అనుసంధానాలు, వైకల్యాలున్న వ్యక్తుల ఆర్థిక స్వాతంత్ర్యానికి జిల్లా స్థాయి కార్యక్రమాలు, దృష్టిమాంద్య పరికరాల పంపిణీ మరియు ఇతర మానవవనరుల సంబంధిత విషయాలవంటి స్వయం ఉపాధి అంశాలు చేర్చబడ్డాయి.



ప్రత్యేక అవసరాలు మరియు అభివృద్ధి జాప్యాలున్న పిల్లల తల్లిదండ్రులకు సమూహ చికిత్స సెషన్ల ప్రాముఖ్యత గురించి విజయవాడ ప్రాంగణంలో దృష్టి పునరావాస బృందం జనవరి 18వ తేదీన ఒక వర్క్‌షాప్ నిర్వహించారు. పిల్లలు ఒక సమూహంలో భాగంగా ఉన్నప్పుడు ఎంత బాగా ప్రతిస్పందిస్తారో తెలియజేసేటందుకు సమూహ కార్యక్రమాలు మరియు ఆటలు నిర్వహించబడ్డాయి.



ఎల్వీపిఇఐ విశాఖపట్టణంలో జనవరి 21వ తేదీన వ్యవస్థ అంతటిలోనీ మొదటి సంవత్సర కాంప్రిహెన్సివ్ ఫెల్లోలకు మరియు హైదరాబాద్, భుబనేశ్వర్ ప్రాంగణాలలోని డిఎన్‌బి రెసిడెంట్లకు గ్లకోమా ఎగ్జిట్ కాంపిటెన్సీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



దృష్టి కేంద్ర వ్యవస్థ సమన్వయకర్తలకు మరియు తృతీయశ్రేణి కేంద్రాల ఆప్టికల్ సిబ్బందికి ఒక నాయకత్వ శిక్షణా వర్క్‌షాప్ జనవరి 23–24 తేదీలలో ఎల్వీపిఇఐ కిస్మత్‌పూర్ ప్రాంగణంలో నిర్వహించారు. వినియోగదారుడు మరియు మీడియా సంబంధాలు, ప్రదర్శన మరియు భావప్రసార నైపుణ్యాలపై కేంద్రీకరించిన ఈ శిక్షణలో 27మంది పాల్గొని ప్రయోజనం పొందారు.

## గౌరవాలు & పురస్కారాలు

డా శుభ్రభత చక్రబర్తి ట్రాన్స్‌లేషనల్ విజన్ సైన్స్ & టెక్నాలజీ సంపాదకవర్గానికి తిరిగి ఎంపికయ్యారు.

డా ఇందర్జీత్ కౌర్ జర్నల్ ఆఫ్ జెనెటిక్స్ అసోసియేట్ ఎడిటర్‌గా ఆహ్వానించబడ్డారు.

బెంగళూరులో జనవరి 6వ తేదీన జరిగిన ఎరూడియో 2017 ఆలెర్గన్ క్విజ్ పోటీలో:

- డా గౌర చట్టన్నావార్ క్విజ్ పోటీలో మూడవ స్థానం సంపాదించడం ద్వారా హాంగ్‌కాంగ్‌లో ఫిబ్రవరిలో జరగబోయే ఏషియా–పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తల్మాలజీకి ఒక స్పాన్సర్‌షిప్‌కు అర్హతను సంపాదించారు.
- ట్యూబర్ క్యులర్ కోరోయిడిటిస్ అంశంపై డా వివేక్ మహేంద్ర ప్రదర్శన ఉత్తమ కేస్ ప్రెజెంటేషన్‌గా గుర్తించబడింది.

ఏపిఏవో వార్షిక సమావేశాల శాస్త్రీయ కార్యక్రమాలకు వారి సహకారం మరియు అంకితం చేసిన సమయానికి గుర్తింపుగా ఏషియా–పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తల్మాలజీ కౌన్సిల్ డా సావిత్రి శర్మ, డా స్వాతి కల్కి మరియు డా జయ్‌కుమార్ ఛబ్లానిలకు ఏపిఏవో ఎఛీవ్మెంట్ ఆవార్డ్ 2018ను అందజేస్తారు.

ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (పిఎంఐ) తమ పిఎంఐ టెక్నాలజీ మెంటర్ అడ్వైజరీ గ్రూప్ (టెక్ మాగ్)లో రామం ఆత్మకూరి సభ్యత్వాన్ని ఒక సంవత్సర కాలానికి పొడిగించింది.

2017–18 ఇండియా విజన్ ఇన్‌స్టిట్యూట్ (ఐవిఐ) విద్యార్థి పరిశోధనా గ్రాంట్లను తమ ప్రాజెక్టులకు గెలుచుకున్న ఎల్వీపిఇఐ బాష్ & లాంబ్ స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీ విద్యార్థులు:

- రిషభ్ భరద్వాజ్, సాయి స్రవంతి మరియు స్నేహారెడ్డి
- దివ్యశ్రీ, సాహితి పంతడి మరియు స్వాతి పాణిగ్రాహి
- ఝాన్సీ ప్రియాంక, సంపత్ కొండా మరియు కొల్లి లక్ష్మీ నవీన

డా జావేద్ అలీ రూపొందించిన వినూత్న 'అట్లాస్ ఆఫ్ లాక్రిమల్ డ్రైనేజ్ డిజార్డర్స్ 'సింగపూర్ లో ఆవిష్కరించబడింది. జర్మనీకి చెందిన స్ప్రింగర్ ప్రచురించిన ఈ పుస్తకంలో 2300కు పైగా దృష్టాంతాలు ఉన్నాయి.

ఆఫ్తాల్మిక్ ప్లాస్టిక్ అండ్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ జర్నల్‌లో ప్రచురితమైన వ్యాసంలో డా జావేద్ అలీ ఒక కొత్త వ్యాధి 'ఇడియోపథిక్ కనలిక్యులర్ ఇన్‌ఫ్లమేటరీ డిజీజ్ (ఐసిఐడి)' గురించి, వ్యాధి 5 వివిధ దశలను నిరూపించి, ప్రతిపాదిత రోగనిర్ధారణ ప్రమాణాలు మరియు ప్రస్తుత అవగాహన ప్రకారం అత్యుత్తమ వ్యాధి నిర్వహణలను వివరించారు.

ఎఐవోఎస్–ఐజెవో (ఆల్ ఇండియా ఆప్తల్మాలజికల్ సొసైటీ – ఇండియన్ జర్నల్ ఆఫ్ ఆప్తల్మాలజీ) 2016లో:

- డా స్వాతి కలికి: తన పేపర్ 'రీకాంబినెంట్ ఇంటర్ఫెరాన్ ఆల్ఫా 2బి ఫర్ ఆక్యులర్ సర్ఫేస్ స్క్వామస్ నియోప్లాసియా: ఎన్ ఎఫీషియంట్ అండ్ కాస్ట్–ఎఫెక్టివ్ ట్రీట్‌మెంట్ మోడాలిటీ ఇన్ ఏషియన్ ఇండియన్ పేషంట్స్'కు స్వర్ణ పురస్కారం గెలుచుకున్నారు.
- డా జావేద్ అలీ: తన పేపర్ 'ఔట్కంస్ ఆఫ్ ఎండోస్కోపిక్ డిసిఆర్: ఎక్స్‌పీరియన్స్ ఆఫ్ ఎ ఫెల్లోషిప్ ట్రెయినీ ఎట్ ఎ టెర్షియరీ కేర్ సెంటర్'కు రజత పురస్కారం గెలుచుకున్నారు.

జనవరి 28వ తేదీన జరిగిన పదకొండవ వార్షిక ఆంటోనియా షాంపాలిమౌడ్ సింపోజియం, ఎల్విపిఇఐ-షాంపాలిమౌడ్ ఫౌండేషన్ల 10 సంవత్సరాల సహకారానికి చిహ్నం. ఎల్విపిఇఐ ప్రాధమిక, ద్వితీయశ్రేణి మరియు తృతీయశ్రేణి కేంద్రాల మరియు లైబీరియా మొన్రోవియాలోని మొట్టమొదటి విదేశ కేంద్ర ప్రతినిధులు నివేదికలు సమర్పించారు. పరిశోధనా కార్యక్రమాల పై తాజా సమాచారాన్ని పంచుకున్నారు. కీలకోపన్యాసాన్ని జపాన్‌లోని రికెన్ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ బయాలాజీకు చెందిన డా మసయో తాకాహాషి వెలువరించారు. నోబుల్ గ్రహీత ప్రొఫెసర్ మార్టిన్ ఛాల్ఫీ (బయోలాజికల్ సైన్సెస్, కొలంబియా యూనివర్సిటీ, న్యూయార్క్) మరియు లెయిబ్నిజ్ పురస్కార విజేత ప్రొఫెసర్ బ్రిజిట్ రోయేదర్ (హెడ్ ఆఫ్ బయోలాజికల్ సైకాలజీ అండ్ న్యూరోసైకాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హాంబర్గ్, జర్మనీ) ప్రత్యేక ఉపన్యాసాలను వెలువరించారు.






## ప్రారంభోత్సవాలు




ఎల్విపిఇఐకు చెందిన తేజ్ కోహ్లి కార్నియా ఇన్‌స్టిట్యూట్ రూపొందించిన 'కాల్ నేత్ర' అనే ఒక నేత్ర సంరక్షణా హెల్ప్ లైన్ జనవరి 12వ తేదీన నెల్లూరులో భారత ఉపరాష్ట్రపతి, గౌరవనీయులు శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు మరియు తమిళనాడు గవర్నర్, గౌరవనీయులు శ్రీబన్వారీలాల్ పురోహిత్‌లచే ప్రారంభించబడినది. టోల్‌ఫ్రీ నంబర్ 18002002211తో పనిచేసే ఈ ఉపక్రమంద్వారా ప్రజలలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వివిధ కంటివ్యాధులపట్ల అవగాహన కల్పించబడుతుంది. ఫోనుచేసినవారు తొలిదశ వైద్య సలహా, అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతులు మరియు వారి పరిసర ప్రాంతాలలో అత్యంత సమీపంలో ఉన్న నేత్ర సంరక్షణా ప్రదాతల వివరాలను అందుకుంటారు. ఈ సౌకర్యం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాలలో అందుబాటులో ఉన్నది. కొంతకాలం తరువాత ఇది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలోని ఇతర జిల్లాలకు, చివరిగా దేశమంతటా విస్తరించబడుతుంది.

రేబాన్ సన్ ఆప్టిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లాలో ద్వితీయశ్రేణి కేంద్రం మదనపల్లి ఐ సెంటర్‌కు అనుబంధంగా నాలుగు నూతన ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాలను చిత్తూరు పీలేరు శాసనసభ్యులు శ్రీ చింతల రామచంద్రారెడ్డి ప్రారంభించారు.






#165 తంబళ్లపల్లె విజన్ సెంటర్ (జనవరి 1); #166 ములకలచెరువు విజన్ సెంటర్ (జనవరి 1); #167 గుర్రంకొండ విజన్ సెంటర్ (జనవరి 2); #168 వాయల్పాడు విజన్ సెంటర్ (జనవరి 13). ఇందులో వాయల్పాడు జిల్లా పరిషత్ టెరిటోరియల్ నియోజకవర్గంకు చెందిన శ్రీమతి ఎస్ శ్రీవల్లి, వాయల్పాడు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ వెంకటేశ్వర రెడ్డి; పూర్వ జెడ్‌పిటిసి శ్రీ షేక్ మస్తాన్ కూడా పాల్గొన్నారు.

## వార్షికోత్సవాలు

10వ వార్షికోత్సవం – సుధాకర్ & శ్రీకాంత్ రావి ఐ సెంటర్, మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఏపి; 3 జనవరి

5వ వార్షికోత్సవం – పెదపాడు విజన్ సెంటర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఏపి; 4 జనవరి

4వ వార్షికోత్సవం – అరకు విజన్ సెంటర్, విశాఖపట్టణం జిల్లా, ఏపి; 5 జనవరి

3వ వార్షికోత్సవం – ఎడ్వర్డ్ & సూనా బ్రౌన్ ఐ సెంటర్, ధూళిపాళ, గుంటూరు జిల్లా, ఏపి; 12 జనవరి

12వ వార్షికోత్సవం – మిథు తుల్సి ఛన్రాయ్ ప్రాంగణం, భుబనేశ్వర్, ఒడిషా; 16 జనవరి

11వ వార్షికోత్సవం – తెల్కపల్లి విజన్ సెంటర్, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణా; 24 జనవరి

2వ వార్షికోత్సవం – గూడూరు & రాపూర్ విజన్ సెంటర్లు, నెల్లూరు జిల్లా, ఏపి; 29 జనవరి

7వ వార్షికోత్సవం – డేవిడ్ బ్రౌన్ చిల్డ్రన్స్ ఐ కేర్ సెంటర్, కేవిసి ప్రాంగణం, విజయవాడ, ఏపి; 29 జనవరి

2వ వార్షికోత్సవం – కోట & నాయుడుపేట విజన్ సెంటర్లు, నెల్లూరు జిల్లా, ఏపి; 30 జనవరి

12వ వార్షికోత్సవం – ఉట్నూరు విజన్ సెంటర్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా; 31 జనవరి

## కార్యక్రమాలు, వార్తలు



ప్రప్రథమ క్రొవ్విడి ఫామిలీ ఎండోమెంట్ ఉపన్యాసాన్ని "రీఇన్వెంటింగ్ త్రూ ఇంట్రాప్రెన్యూరియల్ లీడర్ షిప్" అనే అంశంపై ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి)లో క్లినికల్ ప్రొఫెసర్ డా డివిఆర్ శేషాద్రి జనవరి 27వ తేదీన ఎల్విపిఇఐ హైదరాబాద్ ప్రాంగణంలో వెలువరించారు. శ్రీ క్రొవ్విడి సుబ్బారావుగారి స్మృతిలో క్రొవ్విడి కుటుంబం ఉపక్రమించిన ఈ ఉపన్యాసం ప్రత్యేకంగా మేనేజ్‌మెంట్ విద్య, ముఖ్యంగా ఆసుపత్రి నిర్వహణపై దృష్టి పెడుతుంది.



భుబనేశ్వర్‌లోని మిథు తుల్సి ఛన్రాయ్ ప్రాంగణం 12వ స్థాపనా దినోత్సవం సందర్భంగా జనవరి 16వ తేదీన ఎనిమిదవ బిజయానంద పట్నాయక్ స్మారకోపన్యాసాన్ని "నో నార్త్ ఆర్ సౌత్ ఇన కంటెంపరరీ ఐ కేర్ – బౌండరీస్ రీడిఫైన్డ్" అంశంపై హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ ప్రొఫెసర్ జివిఎస్ మూర్తి వెలువరించారు. కీర్తిశేషులు డా బిజయానంద్ పట్నాయక్ సతీమణి డా కల్పి పట్నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బిఎడ్ (ప్రత్యేక విద్య) చేస్తున్న 16మంది విద్యార్థుల బృందం సంస్థలో అందుబాటులో ఉన్న దృష్టి పునరావాస మరియు దృష్టిమాంద్య సేవలగురించి తెలుసుకోవడానికి ఎల్విపిఇఐ విశాఖపట్టణం ప్రాంగణాన్ని సందర్శించారు.

## అతిథులు

డా స్టీవ్ స్వియోక్లో, సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్, అటెలెరిక్స్ లిమిటెడ్, న్యూకాసిల్ అపోన్ టైనె, యూకే; అతిథి ఉపన్యాసం: 'అటెలెరిక్స్: స్టోరేజ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ హ్యూమన్ సెల్స్ ఎట్ రూం టెంపరేచర్'; జనవరి 19.

1991 సంవత్సర నోబుల్ లారియేట్ ఇన్ ఫిజియాలజీ ఆర్ మెడిసిన్ డాఎర్విన్ నెహెర్ జనవరి 3వ తేదీన ఎల్విపిఇఐ ఫాకల్టీతో సంభాషించారు.

డా కబిలన్ పిచ్చైముత్తు, పోస్ట్-డాక్టరల్ ఫెల్లో, యూనివర్సిటీ ఆఫ్ హాంబర్గ్, జర్మనీ; అతిథి ఉపన్యాసం: 'పెర్సెప్చువల్ సప్రెషన్ మెకానిజమ్స్ ఇన్ హెల్తీ ఏజింగ్'; జనవరి 16

యూఎస్‌ఏలోని జాన్స్ హాప్కిన్స్ కారే బిజినెస్ స్కూల్ విద్యార్థులు స్టీవ్ డిమార్స్, జోల్ ఇగు మరియు గ్రేస్ ట్సాయ్ 'ఇన్నోవేషన్ ఫర్ హ్యుమానిటీ' ప్రాజెక్ట్‌లో భాగంగా జనవరి 4–19 తేదీలలో సంస్థను సందర్శించారు.


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org